

జిల్లా కేంద్రంలో శమీ పూజలు చేస్తున్న ఉద్యోగ జేఏసీ నాయకులు



కోటగిరి మండల కేంద్రంలో శమీపూజలు



సుద్దపల్లి గ్రామంలో..



ఆలయంలో పూజలు చేస్తున్న వందిమడుగు గ్రామస్తులు



బాల్కొండలో రావణ దహనం

# శమీ పూజలు.. పాలపిట్టల దర్శనం

- ఘనంగా దసరా సంబురాలు
- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, అక్టోబర్ 24 : దసరా సంబురాలను జిల్లా ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. ఉదయం వాహనాలు, ఆయుధ పూజలు చేశారు. సాయంత్రం కొత్త బట్టలు ధరించి పాలపిట్టలను దర్శించుకున్నారు. శమీ పూజలు చేశారు. ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్ని పనుల్లో విజయాలు చేకూరాలని వేడుకున్నారు. గ్రామాల్లో వీడీసీలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కుల సంఘాల ఆధ్వర్యంలో ప్రజలు డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా వెళ్లి శమీ పూజలు చేశారు. బంగారంగా భావించే శమీ ఆకులను ఒకరినొకరు పంచుకొని ఆప్యాయంగా అలయ్ బలయ్‌తో శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. చెడుపై సాధించిన విజయానికి గుర్తుగా పలుచోట్ల రావణ దహన కార్యక్రమాలు చేపట్టారు. జిల్లా కేంద్రంలోని ఆర్యసమాజ్ అధ్వర్యంలో యజ్ఞం, దసరా శోభాయాత్ర నిర్వహించి పండుగ ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. పలు గ్రామాల్లో దసరా వేడుకలను మంగళవారం నిర్వహించారు. సంబురాల్లో ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధలు పాల్గొని సందడి చేయగా, పలు మండలాల నాయకులు వారిని కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.



ఆర్మూర్‌లో నిర్వహించిన దసరా వేడుకల్లో పాల్గొన్న పట్టణ ప్రజలు



సుద్దపల్లిలో రావణ దహనం



మోర్తాడ్‌లో వేంకటేశ్వరస్వామి పల్లకీసేవ



నగరంలోని నవదుర్గామాత ఆలయంలో పూజలు చేస్తున్న ఉద్యోగ సంఘాల ప్రతినిధులు



జక్రాన్‌పల్లి మండలం మనోహరాబాద్‌లో..



ఇందల్వాయి మండలం చాంద్రాయన్‌పల్లిలో..



ముప్కాల్‌లో జంబి కొట్టడానికి తల్వార్‌తో వెళ్తున్న గ్రామస్తులు..



స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న చందూర్ మండల నాయకులు



రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు మిఠాయి తినిపిస్తున్న జక్రాన్‌పల్లి మండల నాయకులు



ఎమ్మెల్యే బాజిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న ధర్పల్లి మండల నాయకులు



మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న రూరల్ మండల నాయకులు